ప్రజాశక్తి
ఆదివారం 1 అక్టోబరు 2023
5
శ్రీకాకుళం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు మద్దతుగా 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ఏడు నుంచి 7.05 గంటల పళ్లాలు, డప్పులు, ఈలలు, హారన్లతో టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. ఇందులో భాగంగా ఆమదాలవలసలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ డప్పు కొట్టి నిరసన తెలిపారు.

వార్త... 6వ పేజీలో

ప్రజారోగ్య పరిరక్షణకే 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు బిపిని పరీక్షిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - జలుమూరు

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మండలంలోని లింగాలవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలను ఆరోగ్యవంతులని చేయడమే లక్ష్యమన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇంటి వద్దకే వచ్చిన వైద్య సిబ్బందికి సహకరించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1.62 కోట్ల కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో 45 రోజుల పాటు 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను నిపుణులైన వైద్యులతో గుర్తించి, వారికి చికిత్స చేయించనున్నామన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల నివేదికల ఆధారంగా వారికి చికిత్స అందించడమే కాకుండా ఇంకా ఏవైనా వ్యాధులు ఉంటే మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేయనున్నామని చెప్పారు. 14 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రజలందరికీ వైద్యంతో రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గంలో 25 క్యాంపులు చేపట్టనున్నామన్నారు. మొత్తం 4,180 మంది ఎన్‌రోల్‌మెంట్ చేసుకోగా, వారికి బిపి, షుగర్, కంటి వంటి 18 రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎంహెచ్‌ఒ బి.మీనాక్షి, ఎంపిపి వాన గోపి, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు డి.మన్మథరావు, వ్యవసాయ సలహా సంఘం మండల అధ్యక్షులు బుక్క లక్ష్మణరావు, తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఒ ఎల్.వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఒక దొంగ జైలులో... మరో దొంగ ఢిల్లీలో...

- చంద్రబాబు, లోకేష్‌కు మంత్రి అప్పలరాజు చురకలు
- ఈనెల మూడో వారంలో కిడ్నీ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - పలాస

40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ స్కామ్‌లో రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్నారని, ఆయన తనయుడు లోకేష్ తనను అరెస్ట్ చేయొద్దని ఢిల్లీలో దాక్కున్నారని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని అల్లుకోలలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలను శనివారం ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అల్లుకోల సర్పంచ్ దువ్వాడ వామాక్షి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ దమ్ముంటే తమను అరెస్ట్ చేయాలని తొడలు కొట్టారని చెప్పారు.

ఈనెల మూడో వారంలో కిడ్నీ ఆస్పత్రి ప్రారంభం

ఈనెల మూడో వారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 200 పడకల ఆస్పత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం, రూ.700 కోట్లు వ్యయంతో నిర్మాణం చేపడుతున్న మంచినీటి పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాలను గౌతు కుటుంబం 60 ఏళ్లుగా పరిపాలించి ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. 60 నెలలుగా ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసి ఎంతో అభివృద్ధి చేశానని, దీనిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. లొద్దభద్ర పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల రోడ్డు పూర్తి చేసి ఎన్నికలో ఓట్లు అడిగేందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎంపిపి ఉంగ ప్రవీణ, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, హనుమంతు వెంకటరావు, సచివాలయ మండల కన్వీనర్ దువ్వాడ రవికుమార్, ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, వ్యవసాయశాఖ ఎడిఎ ఎల్.వి మధు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మాట్లాడుతున్న కళా వెంకటరావు

రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న జగన్

- 20 రోజుల్లో ఒక్క ఆధారాన్ని చూపలేకపోయారు
- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కళావెంకటరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపు ధోరణి అవలంభిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు విమర్శించారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ.లక్షల కోట్లు కొల్లగొట్టి 16 నెలల పాటు జైల్లో ఉన్న వ్యక్తి, ముఖ్యమంత్రిగా అరాచక పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. తాను చేసిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రత్యర్థులపై బురదజల్లే ప్రయత్నమే చంద్రబాబు అరెస్టు అని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షసాధింపుతోనే అరెస్టు చేశారని చెప్పారు. అరెస్టు చేసి 20 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క ఆరోపణను రుజువు చేయలేకపోయారని తెలిపారు. ఆధారాల్లేని కేసులో జైలుకు పంపించారని చెప్పారు. ప్రశ్నించే వారిపై అవినీతి బురద చల్లుతున్నారని తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఆయన చేసిన అవినీతి రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. జగన్ తండ్రి వైఎస్ హయాంలోనూ చంద్రబాబుపై కేసులు వేశారని, ఏ ఒక్క కేసు అయినా రుజువు చేశారా? అని అన్నారు.

ఒక్క ఛాన్స్ అని ప్రజలు జగన్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ఇసుక, మద్యం, భూ ఆక్రమణలు వంటి రూ.లక్షల కోట్ల కుంభకోణాలకు తెరతీశారని ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం బ్రాండ్‌లను ఉత్పత్తి చేస్తున్న ఓనర్‌లు ఎవరో చెప్పాలన్నారు. పానీపూరి షాపుల్లో సైతం ఆన్‌లైన్ పేమెంట్ ఉందని, మద్యం విక్రయాల్లో ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. బురద జల్లేస్తాం కడుక్కోండి అంటే కుదరదని, ప్రపంచం మొత్తం చంద్రబాబుకు అండగా నిలిచిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపికి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గాన్ని ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రేపు 'స్పందన' లేదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రతి సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే స్పందన కార్యక్రమం ఈనెల రెండో తేదీన గాంధీ జయంతి సెలవు దినం సందర్భంగా నిర్వహించడం లేదని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు వ్యయప్రయాసలకోర్చి రావద్దని, ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

రక్తదానానికి ముందుకు రావాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో పెరుగుతున్న రక్తం అవసరాలకు అనుగుణంగా ప్రజలు స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. నగరంలోని కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ పట్టా అందుకోక ముందే ఉద్యోగాలు కల్పిస్తూ నిరంతర రక్తసేవలో కాకినాడ ఆదిత్య కళాశాల ముందుంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా మలేరియా, టైఫాయిడ్, డెంగీ ఎక్కువ ఉన్నందున ప్లేట్‌లెట్స్ కొరత ఏర్పడుతోందని తెలిపారు. రక్తదానం చేసిన 200 మంది విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదిత్య కళాశాలల అధినేత ఎన్.శేషారెడ్డి, ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.వి.ఎన్.ఎల్ నాయుడు, శ్రీకాకుళం డైరెక్టర్ బరాటం శ్రీనివాస్ చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వి వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెఇపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య, సత్యనారాయణ, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌత్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి పి.చరణ్, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల అంకితభావంతో సంస్థ పురోభివృద్ధి

శ్రీకాకుళం : ఉద్యోగులు అంకితభావంతో పనిచేయడం ద్వారానే ఏ సంస్థ అయినా పురోభివృద్ధి చెందుతుందని సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి అన్నారు. ఎచ్చెర్ల మండలం నవభారత్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో క్లర్క్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సిహెచ్.త్రినాథ్ వీడ్కోలు సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం వల్లే ప్రజాశక్తిలో ఆయన దీర్ఘకాలం పనిచేయగలిగారని చెప్పారు. మేనేజర్ పి.కామినాయుడు మాట్లాడుతూ అప్పగించిన పనిని నిబద్ధతతో పనిచేశారని, త్రినాథ్ అందించిన సేవలను కొనియాడారు. విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభాకరరావు, ఎం.ఆదినారాయణమూర్తి, సీనియర్ పాత్రికేయులు భాస్కరరావు, ఉద్యోగులు త్రినాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం త్రినాథ్, ఆయన సతీమణి కృష్ణవేణిని ఘనంగా సత్కరించారు. సర్క్యులేషన్ ఎగ్జిక్యూటివ్ సింహాచలం ఆహ్వానం పలకగా, ఎడిటివి జిల్లా ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సమన్వయ కమిటీ కన్వీనర్ ఎ.సోమశేఖర్, డెస్క్ ఇన్‌ఛార్జి జి.లక్ష్మణరావు, స్టాఫ్ రిపోర్టర్ టి.భీమారావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వీసుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా 'పప్పల'

శ్రీకాకుళం అర్బన్ : రెవెన్యూ సర్వీసుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జిల్లాకు చెందిన పప్పల వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి ఎన్నిక కావడం ఇది రెండోసారి. ప్రస్తుతం ఆయన జి.సిగడాం తహశీల్దార్‌గా పనిచేస్తున్నారు. విజయవాడలో ఉన్న రెవెన్యూ భవనంలో సంఘం రాష్ట్ర ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచరాన శ్రీరాములు, బి.వి.వి.ఎన్ రాజు, ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, కోశాధికారి జి.ఎల్.వి శ్రీనివాసరావు ఇతర నాయకులు హాజరై ఆయన్ను అభినందించారు.

వాహనాలను ప్రారంభిస్తున్న ఓబులేసు

గ్రీన్ ఎనర్జీ వైపు అడుగేద్దాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు అన్నారు. గో ఎలక్ట్రిక్ గో గ్రీన్ నినాదంతో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను ఆసక్తిగా పరిశీలించారు. నెడ్‌క్యాప్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎ.త్రినాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వాహనాన్ని నడిపి పరిశీలించారు. అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధనాల వల్ల కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

నెడ్‌క్యాప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యుత్ వాహనాల ఖరీదు కంపెనీ, మోడల్ బట్టి రూ.1.30 లక్షల నుంచి రూ.1.85 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ వాహనాలు ఇంటి వద్దే ఛార్జింగ్ చేసుకోవచ్చని ఒకసారి ఛార్జింగ్‌కు 4, 5 గంటలు పడుతుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు evnredcap.in పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాపు, వెలమ కార్పొరేషన్ల డైరెక్టర్లు సునీత, గంగు శారద, సీపాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛతా శ్రమదానం

శ్రీకాకుళం : స్వచ్ఛతా శ్రమదానం పేరుతో జిల్లావ్యాప్తంగా ఆదివారం పరిసరాల పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 912 పంచాయతీలు, 1365 గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో రాజకీయ ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతారని తెలిపారు. జిల్లా ప్రజానీకం, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయి స్వచ్ఛతా శ్రమదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వేదికగా ఉదయం పది నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లు, కాలువలు, నీటికుంటలు, బావులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సామూహిక పరిశుభ్రతా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. గంటపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని వారు చేసిన సేవా విశేషాలు, ఫొటోలను https/:swachhataseva.com పోర్టల్‌లో అప్‌లోడ్ చేయొచ్చని సూచించారు. ఉత్తమ సేవకులకు స్థానిక సర్పంచ్, కార్యదర్శుల ద్వారా ప్రశంసాపత్రాలు అందుతాయని వివరించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శాంతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమాజంలో ఆడ, మగ లింగబేధం ఉండరాదని రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి అన్నారు. లింగ నిష్పత్తి, లింగ నిర్ధారణ (పిసిపిఎన్‌డిటి) చట్టంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం ఆర్‌డిఒ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును పర్యవేక్షించాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బాలబాలికలు ఇద్దరూ సమానమేనని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అవగాహన కల్పించాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి బహిర్గతం చేస్తున్న స్కానింగ్ కేంద్రాలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఉప వైద్యారోగ్యశాఖ అధికారి బి.అనురాధ, రిమ్స్ సహాయ ప్రొఫెసర్ విద్యాసాగర్, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నిరంతరం ప్రజోపయోగ సేవలు అందుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించుకునేందుకు ప్రజలు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని లోక్ అదాలత్ శాశ్వత చైర్మన్ సువర్ణరాజు అన్నారు. నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యాన స్వయంశక్తి సంఘాల సభ్యులకు శనివారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మానవ వనరుల వినియోగంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. భూగర్భ జలాల వినియోగం, పారిశుధ్యం, బీమా సౌకర్యాలు, టెలిఫోన్, ఆస్పత్రులు వంటి వాటిని అందించడంలో ఎక్కడైనా లోపాలు ఉంటే న్యాయస్థానం ద్వారా ప్రశ్నించి తగిన పరిహారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్ కుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్ నాగమణి, రిసోర్స్‌పర్సన్ పాల్గొన్నారు.

టిక్కెట్లు రాని జగన్ మనుషులెవరో?

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

'మీలో చాలామందికి మళ్లీ టిక్కెట్లు రావచ్చు... కొందరికి ఇవ్వలేకపోవచ్చు. టిక్కెట్ వచ్చినా, రాకపోయినా మీరు నా మనుషులే. ఎన్నికల్లో తప్పులు చేయకూడదని తీసుకునే నిర్ణయాలకు సహకరించాలి' అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో చేసిన వ్యాఖ్యలతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల్లో కలవరం మొదలైంది. నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయం లేనిచోట, మార్చడం సాధ్యం కాని స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు కొంత ధైర్యంగా ఉన్నా, తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల్లో మాత్రం గుబులు రేగుతోంది. ఎవరెవరికి టిక్కెట్లు వస్తాయి, ఎవరికి రావనే విషయం బయట పడకున్నా పార్టీపరంగా చేస్తున్న సర్వేల్లో వారి చిట్టా అధిష్టానం దగ్గర ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ సర్వేలు చివరి దశకు వచ్చినట్లు సమాచారం. సర్వేల విషయం పక్కన పెడితే పలు నియోజకవర్గాల్లో ఇటీవల జరుగుతున్న అసమ్మతి కార్యకలాపాలు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిని స్పష్టం చేస్తున్నాయి. ప్రజల్లో ఎమ్మెల్యేలు ఉంటున్న తీరు, వారికున్న ఆదరణ వంటి అంశాలపై పలు సర్వేలు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. జిల్లాకు సంబంధించి పార్టీకి చేరిన సర్వేల్లో ఎచ్చెర్ల, పాతపట్నం నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి బాగాలేదని తెలిసింది. సిట్టింగ్ అభ్యర్థులను వ్యతిరేకించే విషయంలో రెండు చోట్లా దగ్గర పోలికలు ఉన్నాయి. అసమ్మతి నాయకులు రోడ్డెక్కడం, జగన్ ముద్దు... ఎమ్మెల్యేలు ర్యాలీలు, ఆందోళనలు చేసిన పరిస్థితిని చూశాం. వారికి మళ్లీ టిక్కెట్ ఇస్తే ఓడిస్తామంటూ అసమ్మతి నాయకులు మరీ శపథం చేస్తున్నారు. నాయకుల్లో అసంతృప్తికి ఎమ్మెల్యేల స్వయంకృతాపరాధమే ఎక్కువగా కనిపిస్తోంది. పార్టీకి తొలి నుంచి కష్టపడిన వారిని విస్మరించి, తన మనుషులకో, టిడిపిలో నుంచి వచ్చిన వారికో పదవులు, పనులు కట్టబెట్టడం నాయకుల తిరుగుబాటుకు దారితీసింది. దీనికితోడు జిల్లాకు చెందిన పార్టీ పెద్దలు ఆయా నియోజకవర్గాల్లో చిచ్చు రాజేస్తుండడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లు అసమ్మతి పతాక స్థాయికి చేరుకుంటోంది.

ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌పై ముఖ్య నాయకులు, కేడర్ తిరుగుబాటు చేసిన పరిస్థితులను పొరుగు జిల్లాకు చెందిన అమాత్యుని కుటుంబానికి చెందిన ముఖ్య నేత ఒకరు తనకు అనుకూలంగా మార్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. విజయనగరం జిల్లాలో కాపు సామాజిక తరగతి అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో మంత్రి, అతని కుటుంబసభ్యులే పాగా వేయడంతో కొత్త నియోజకవర్గం కోసం అన్వేషణ మొదలుపెట్టినట్లు తెలిసింది. ఇందులో భాగంగా జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఎచ్చెర్లపై ప్రధానంగా దృష్టిసారించినట్లు అనుచరులు చెప్తున్నారు. అధిష్టానం అతనికే టిక్కెట్ కేటాయిస్తుందన్న ప్రచారం మరోవైపు జోరుగా సాగుతోంది. పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి కూడా తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎన్నికల నుంచి ప్రారంభమైన అసమ్మతి నానాటికీ పెరుగుతూ వస్తోంది. పలు మండలాల్లో కేడర్ నుంచి ఇబ్బందులు ఎదురుకాకుండా చివరకు పోలీసుల సాయంతో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇక్కడా రెడ్డి శాంతిని మార్చవచ్చన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పైగా స్థానికత అంశాన్ని అక్కడి అసమ్మతి నాయకులు లేవనెత్తి ప్రచారం చేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు నియోజకవర్గంలో పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విస్తృతంగా జనాలను కలుసుకుంటున్నారు. మామిడి శ్రీకాంత్, కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు తులసీ వరప్రసాద్ ఎమ్మెల్యే అభ్యర్థిని మారిస్తే తమకు టిక్కెట్ ఇవ్వాలని ఎవరికి వారే తమవంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

శ్రీకాకుళం నియోజకవర్గంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై కేడర్‌లో అసంతృప్తి లేకున్నా ప్రభుత్వంపై ఆగ్రహం నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ధర్మాననే పోటీ చేయాలని అటు అధిష్టానమూ కోరుకుంటోంది. 40 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, విశ్రాంతి కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఇటీవల విన్నవించినా సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కసారి పోటీ చేయాలని సూచించినట్లు తెలిసింది. పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కేడర్ నుంచి తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నా ప్రత్యామ్నాయం లేకపోవడంతో అక్కడ అభ్యర్థిని మార్చే ఉద్దేశం అధిష్టానానికి లేదనే చర్చ పార్టీలో నడుస్తోంది. ఎన్నికలు ఏవైనా గెలుపు మాదే అంటూ బీరాలు పలికిన ఎమ్మెల్యే కృష్ణదాస్‌కూ అసమ్మతి తలనొప్పిగా మారింది. ఇటీవల వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో ఆయనే స్వయంగా తనపైనా అసమ్మతి ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. కృష్ణదాస్‌పై ఎంత వ్యతిరేకత ఉన్నా అక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు అంటూ ఉండదని ఆయన అనుచరులు గట్టిగా చెప్తున్నారు. టెక్కలిలో దువ్వాడ కుటుంబానికి ఇంటా బయటా పోరు నెలకొంది. ఇటీవల వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు చూసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను తప్పించి ఆయన సతీమణికి అప్పగించారు. నియోజకవర్గంలో ఆమె పనితీరు సంతృప్తికరంగా లేదనే చర్చ కేడర్‌లో నడుస్తోంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల నుంచి ఇప్పటివరకు అదే గ్రూపుల పోరు కొనసాగుతోంది. నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌పై అధిష్టానం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా కొత్త అభ్యర్థిని రంగంలోకి దించనున్నట్లు సమాచారం. జిల్లాలో ఎవరికి టిక్కెట్లు వస్తాయి, ఎవరికి రావనే విషయం తేలాలంటే మరికొద్ది నెలలు ఆగాల్సిందే.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి

వృద్ధులకు పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- టెక్కలి

వయోవృద్ధుల జీవనం కోసం ప్రభుత్వం, ప్రయివేట్ పరంగా అందుతున్న సేవలు, పథకాలపై అవగాహన ఆవసరమని టెక్కలి మున్సిఫ్ మెజిస్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మల్లా తేజ్ చక్రవర్తి అన్నారు. స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాలు వాటి ఆమలు చట్టాలు గూర్చి తెలుసుకోవాల్సిన ఆవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బార్ ఆసోసియేషన్ ఆధ్యక్షులు దివ్వల వివేకానంద, న్యాయవాదులు దవళ రాజేశ్వరరావు, పైడి సాయిరాజ్, పొట్నూరు ఆనందరావు, బి.శ్రీనివాస్, టెక్కలి ఎస్ఐ ఎల్. రామకృష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, డి.ఎ.స్టాలిన్, ప్రదాన హరిశ్చంద్రరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: జీవితమంతా ఎంతో శ్రమ, కష్టంతో పిల్లలను పెంచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచిన తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేయుట ధర్మం కాదని, చట్ట విరుద్ధం అని న్యాయవాదుల సంఘ అధ్యక్షులు డి.నరసింహమూర్తి అన్నారు. స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు భరణి ఆదేశాలు మేరకు శనివారం మండలంలో జర్జంగి గ్రామ సచివాలయం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 2007లో తెచ్చిన వయోవృద్ధుల తల్లిదండ్రుల రక్షణ చట్టంపై వివరించారు. పిల్లలు వారి తల్లిదండ్రులను ప్రేమతో ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు పంచిరెడ్డి అర్జునరావు, పూజారి వాసుదేవరావు, బమ్మిడి జీవన చట్టాలపై అవగాహన కల్పించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - జలుమూరు

జగనన్న ఇళ్ల కాలనీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని చల్లవానిపేట, లింగాలవలస జగనన్న కాలనీని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కాలనీ మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో రోడ్లు, పెయింటింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేసి 4వ తేదీ ఉదయానికే అప్పగించాలని అధికారులకు సూచించారు. జగనన్న కాలనీలో ప్రజలకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించాక డ్రోన్ సాయంతో వీడియోలు తీయాలని అధికారులకు ఆదేశించారు. ఆయనతోపాటు ఎంపిపి వాన గోపి, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, హౌసింగ్ పిడి నక్క గణపతిరావు, ఇఇ కె.అప్పారావు, తహసిల్దార్ బి. సత్యం తదితర అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రకాశరావు

పక్కాగా తరగతుల నిర్వహణ

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పక్కాగా తరగతులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని జిల్లా వత్తి విద్యాశాఖ అధికారి కోట ప్రకాశరావు అన్నారు. శనివారం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి అధ్యాపకుల బోధన నోట్స్, టీచింగ్ డైరీ, బోధన ప్రణాళిక, హాజరు పట్టిక, ప్రయోగశాల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వక్ష, జంతు, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలు బోధించి విద్యార్థులచే చేపించాలని అన్నారు. .ఆయనతోపాటు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణమూర్తి ఉన్నారు.

పోర్టు వాహనాలు అడ్డగింత

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

మూలపేట పోర్టు కోసం సంతబొమ్మాళి పంచాయతీ లక్ష్మీపురం కొండ నుంచి టిప్పర్లతో కంకర నిత్యం తీసికొని వెళ్లడాన్ని లక్ష్మిపురం గ్రామస్తులు నిరసిస్తూ నిలిపివేశారు. వీటివల్ల రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని శనివారం అడ్డగించి ఆందోళన చేపట్టారు. టిప్పర్ డ్రైవర్‌లు ఈ విషయాన్ని పోర్ట్ యాజమాన్యానికి తెలియజేయడంతో పోర్టు సిబ్బంది వచ్చి రోడ్డు మరమ్మతులు చేస్తామని ఒప్పుకోవడంతో గ్రామస్తులు శాంతించి పోర్టు వాహనాలు విడిచిపెట్టారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- టెక్కలి

స్థానిక బిసి బాలుర వసతిగృహ వార్డెన్ వైఖరి సక్రమంగా లేదని, విద్యార్థులపై అనుసరిస్తున్న అనుచిత వైఖరిని విడనాడాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ టెక్కలి డివిజన్ కమిటీ అధ్యక్షులు ఉర్జాన దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎఒ రాజమోహన్‌కి వినతిపత్రం అందించారు. వసతిగృహ విద్యార్థులకు హస్టల్‌లో వంట చేయించకుండా వినాయకచవితి మండపాల వద్ద నిర్వహించే అన్న సంతర్పణ కార్యక్రమానికి విడిచిపెడుతున్నారని వసతిగృహంలోనే భోజనాలు చేస్తామని కోరుతున్న విద్యార్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థుల వద్ద వార్డెన్ తన అవసరాలకు డబ్బులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై ఆడుగ్గా వార్డెన్ చెప్పే సమాధానం భాధ్యతరాహిత్యంగా ఉందన్నారు. ఈ విషయమై వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈయనతో పాటు టెక్కలి మండల కమిటీ నాయకులు సిహెచ్.రవి, ఉమా మహేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎఒకు వినతిపత్రం అందిస్తున్న దుర్గాప్రసాద్

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

ప్రజారోగ్యంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఐసిడిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్రంలోని 1.6 కోట్ల కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధం చేసినట్టు తెలిపారు. దీని కోసం 10వేల ప్రాంతాల్లో 15 వేల జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించేలా ప్రభుత్వం రూపకల్పన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెళియాపుట్టి మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ రెడ్డి శాంతి తహసీల్దార్ పి.సరోజిని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎంఇఒ ఎస్. దేవేంద్రరావు, జడ్పిటిసి గూడ ఎండయ్య తదితరులు పాల్గొన్నారు.

సోంపేట పట్టణంలోని సోంపేట 1 గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపిడిఒ బి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ

పోలాకి మండలం ఉరజాంలో సర్పంచ్ కణితి సత్తిబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఎంతో రక్షణ ఇస్తుంది అనిసూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయిడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, స్థానిర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి మండలం ఉమిలాడ సచివాలయం పరిధిలోని సర్పంచ్ కెల్లి లక్ష్మి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు పాల్గొని రోగులతో మాట్లాడారు.

బూర్జ మండలం డొంకలపర్త సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి బెజ్జపురం రామారావు , ఎంపిపి కె. దీప పాల్గొని మాట్లాడారు. డాక్టర్లు పావని రాజశేఖర్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచ్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు మండలంలోని బాతుపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 271 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురిని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, సర్పంచ్ బత్తిని లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సిహెచ్ ఈశ్వరమ్మ, పిఒపిఆర్డి తిరుమలరావు తదితనేలే పాల్గొన్నారు.

జి. సిగడాం మండలంలోని పెంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జడ్పిటిసి సభ్యులు కాయల రమణ పాల్గొని ఈ వైద్య శిబిరాల్లో ప్రజలకు ఉచితంగా పరీక్షలు, మందులు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు వర్షా రూప, దివ్యాక్షి రాజ్ పుట్, మెడికల్ క్యాంపు స్పెషల్ ఆఫీసర్ కె.రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి మండలంలో దంత గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వైద్యులు, 104 సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొండు చాందని మురళి, ఎంపిపి రోణంకి ఉమా మల్లేశ్వరరావు, వైఎస్ ఎంపిపిలు దుక్క రోజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు మండలం తోలాపిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన సుమారు 348 మందికి వైద్య పరీక్షలను జరిపి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, జడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

సచివాలయ సిబ్బందిపై మండిపడిన విసిలు

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రాష్ట ప్రభుత్వం. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం కొంతమంది సచివాలయం వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌లు భారతీ దివ్య, లాభాల స్వర్ణ మణి మండిపడ్డారు.. శనివారం మున్సిపల్ కౌన్సెల్ సమావేశం ఛైర్సన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహంచారు. మునిసిపాలిటీలో ప్రధానంగా 21, 22 వార్డ్ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నరని, ఇంకా కొంతమంది సచివాలయం సిబ్బంది ఏకంగా ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి గట్టిగా చెబుతామని రాజ్యలక్ష్మి చెప్పారు. 7వార్డ్ పరిధిలో జగనన్న లబ్ధిదారులు ఇళ్ళ స్థలాల కేటాయించిన సమయంలో వార్డ్ కౌన్సిలర్‌కి సమాచారం ఇవ్వకుండా చేస్తున్నారని వైస్ చైర్మన్ లాభాల స్వర్ణ మణి ఫిర్యాదు చేశారు.. దీని మీద ఇరు శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. 15వార్డ్ కౌన్సెల్ సభ్యురాలు. పిలక ఈశ్వరి. దోమలు నివారణకు. చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ గ్రామంలో గత వారం రోజులుగా తాగు నీరు సరఫరా నిలిచిపోయిందని వార్డ్ కౌన్సిలర్ ప్రేమ కుమార్ తెలిపారు. చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టీడిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

పాఠశాల నిర్వహణ బాధ్యత పీడీలదే

ప్రజాశక్తి- టెక్కలి

పాఠశాల నిర్వహణలో కీలకంగా వ్యవహరించే బాధ్యత పీడీలదేనని, పాఠశాల నిర్వహణలో వారు బాధ్యతగా వ్యవహరించినప్పుడు ఆభివృద్ధిలో ముందజ వేయడంతో పాటు భాద్యతలు నిర్వర్తించే ప్రధానోపాధ్యాయులకు సహాయకులుగా టెక్కలి డివిజన్ ఉప విధ్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో శనివారం టెక్కలి, నందిగాం మండలాల వ్యాయామ ఉపాధ్యాయుల సముదాయం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల, నియోజకవర్గ, జిల్లా స్థాయి క్రీడలు నిర్వహణ విజయవంతం కావడం పట్ల ఆమె అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు సంపాధించే విధంగా కృషి చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి దల్లి తులసిరావు రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ఆవసరమని ఆన్నారు. ఇటీవల జిల్లా స్థాయి ఆవార్డును ఆందుకున్న బాలికోన్నత పాఠశాల పిడి ఆదిశేష్‌ని సంఘం తరుపున ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ శాలువా కప్పి సత్కరించారు. నియోజకవర్గ కన్వీనర్ బాడాన నారాయణరావు క్రీడల నివేదిక చదివి వినిపించారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుప్పిలి ప్రకాష్, నాగళ్ల రమేష్, గజలాపు శ్రీనివాసరావు, లక్ష్మణ రాజా, యాగాటి త్రినాధరావు, యరపత్ని వెంకట రమణ, ఆలివేణి, ఆదిశేషు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పగడాలమ్మ

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - కవిటి

తమకు నెలవారీ వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎలక్ట్రికల్ మీటర్ రీడర్లు కోరారు. ఈ మేరకు ఎడిఇ డి.శ్రీనివాసరావుకు శనివారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 3,800 మంది మీటర్ రీడర్లు 15 ఏళ్లనుంచి 25 ఏళ్లకు పైగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్లు వినియోగంలోకి వస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం తమ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సరైన వేతనం, ఉద్యోగ భద్రత లేక తమ కుటుంబాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమపై సానుకూలంగా స్పందించి సంస్థలో తమకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఉద్యోగభద్రత కల్పించాలని, నెలవారి వేతనాలు అమలు చేయాలని కోరారు. అలాగే కుదించిన పని దినాలను ఉపసంహరించు కోవాలని కోరారు. కార్యక్రమంలో జి. ఆనందరావు, డి. భాస్కరరావు, పి లోకనాథం, కె.మనోహర్, పి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మీటర్ రీడర్లు

అందరి సహకారంతో పార్టీ బలోపేతం

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ వైసిపి నూతన అధ్యక్షుడిగా సీనియర్ వైసిపి నేత బలివాడ ప్రకాశ్ రావు పట్నాయక్‌ను నియమించింది. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ కౌన్సిలర్లు, వైసిపి నేతలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ అధ్యక్షులు ప్రకాశ రావు పట్నాయక్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి తన వంతు కషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజవర్గంలో వైసిపి జెండా ఎగురవేయడం తథ్యం అన్నారు. పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ అభివద్ధికి కషి చేస్తామన్నారు.. ఈ సన్మాన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్‌లు భారతి దివ్య, లాభాల స్వర్ణ మణి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షుడుగా సత్యరాజు

కోటబొమ్మాళి : మండలంలో శ్రీజగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నూక సత్యరాజును వైసిపి మండల పార్టీ అధ్యక్షుడుగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నియామిస్తు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. సత్యరాజు మండల పార్టీ అధ్యక్షుడుగా నియామకం పట్ల ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, గురువెల్లి కేశవరావు ఆయనకు అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ భాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనుకు, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణిలకు సత్యరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఖండాపు గోవిందరావు నియామకం

బూర్జ : వైసిపి మండలపార్టీ అధ్యక్షునిగా ఖండాపు గోవిందరావును నియమించినట్లు పార్టీ అధిష్టానం నుండి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తున్న తనపై నమ్మకంతో రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఈ పదవి బాధ్యతలను అప్పజెప్పారని గోవిందరావు తెలిపారు. పార్టీ అభివద్ధి కోసం తన వంతు కషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సీతారాములకు ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబు అరెస్టుపై మోగిన మోత

- జిల్లాలో డప్పులు, తాళాలు, విజిల్స్‌తో నిరసనలు
- వీధుల్లోకి వచ్చి బాబుకు సంఘీభావం

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

శ్రీకాకుళం నగరంలో టిడిపి మోత కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడిని ఎదురుపడి పోరాడలేక దొడ్డిదారిలో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహననాయుడు, మాజీ స్పీకరు కావలి ప్రతిభాభారతి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలు ధ్వజమెత్తారు.వీరు కార్యకర్తలతో కలిసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. నగరంలో బైక్ లతో మోత మోగించారు. పళ్లాలు, స్పూన్లతో మరి కొంతమంది శబ్దం చేస్తూ నిరసన చేపట్టారు.

ఆమదాలవలస పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. జోరు వానలో ని టిడిపి జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూన రవికుమార్, టిడిపి శ్రేణులు కలిసి డప్పులు, తాళాలతో మోత మోగించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, ధవళ అప్పలనాయుడు, గుడ్ల దుర్గాప్రసాద్, బొడ్డేపల్లి లక్ష్మణరావు, తంగి గురయ్య పాల్గొన్నారు. మండలంలోని కొర్లకోట గ్రామంలో సర్పంచ్ సనపల అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు యువకులు మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. కనుగుల వలస గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సీమలవలస గ్రామంలో సర్పంచ్ సనపల చెల్లమనాయుడు ఆధ్వర్యంలో దూసి గ్రామంలో తమ్మినేని అప్పలనాయుడు ఆధ్వర్యంలో తొగరాం గ్రామంలో తమ్మినేని చంద్రశేఖర ఆధ్వర్యంలో అలాగే మండలం, పట్టణంలోని టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

కవిటిలోని రామయ్యపుట్టుగ క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే బెందాళం అశోక్ విజిల్ మోత మోగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పొందూరు మండలం విఆర్ గూడెం గ్రామంలో చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి పిలుపుమేరకు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి సువ్వారి మధు, ఉప సర్పంచ్ ప్రతినిధి సువ్వారి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగులపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

లావేరు మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు మహిళలు పిల్లలు ఇళ్లల్లో నుంచి విధుల్లో కి పెద్ద ఎత్తున వచ్చి వేలాదిమంది పల్లెల్లో డప్పులు విజిల్స్ వేస్తూ నిరసన తెలిపారు తాళ్లవలసలో టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పడి సురేష్ లావేరు పంచాయతీలో ఎచ్చెర్ల మాజీ ఏఎంసి చైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర అడపాకలో మాజీ ఎంపిపి మీసాల రమణ, బెజ్జిపురంలో మాజీ జడ్పిటిసి పి. మధుబాబు తదితరులు ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టిడిపి జిల్లా కార్యాలయం వద్ద 18వ రోజు వాణిజ్య విభాగం ఆధ్వర్యాన చేపట్టిన నిరసన దీక్షలో పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహననాయుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, వాణిజ్య విభాగం ప్రతినిధులు కోరాడ హరి గోపాల్, పొట్నూరు కృష్ణ, గుప్త పాల్గొన్నారు.

ఆమదాలవలస పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద' నేను సైతం బాబు కోసం' రిలే నిరాహార దీక్షలో టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి. దీక్షా శిబిరం వద్దకు ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలలో తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న ఇసుక, మద్యం, భూముల కుంభకోణాలపై తరచూ మాట్లాడుతుండడం సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేక తప్పుడు కేసులు నమోదు చేసి అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు.. రాజధాని అమరావతిలో రింగు రోడ్డు లేని రింగు రోడ్డుపై అక్రమాలు జరిగాయని నారా లోకేష్‌పై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, పొందూరు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, చాపర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి టిడిపి కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్షలో టెక్కలి నియోజకవర్గ రెడ్డిక సామాజిక వర్గం, జనసేన పార్టీ నాయకులు పాల్గొని చంద్రబాబుకు మద్ధతుగా నిరసన తెలిపారు. టెక్కలి నియోజకవర్గ రెడ్డిక కుల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కవిటి మండలం లోళ్లపుట్టుగ, భైరిపురం గ్రామాల్లో శనివారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూణిచంద్ర ప్రకాష్, పొందల కష్ణారావు, సీపాన వెంకటరమణ, బెందాలం విజయ్ కృష్ణ, లోళ్ల శ్రీను, బార్ల చినబాబు పాల్గొన్నారు.

పలాసలో చేపట్టిన 18వ రోజు నిరహార దీక్షలో బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బ్రాహ్మణులను ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడుదేనని, అటువంటి నాయకుడిని జైల్లో పెట్టడం అన్యాయమని అన్నారు. ఈ దీక్షలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివాజీ పాణిగ్రహి, శ్రీకాకుళం జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ త్యాడి, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ అనిల్ శర్మలతోపాటు దీక్ష శిబిరంలో మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర్ శివాజీ పాల్గొన్నారు.

నరసన్నపేట పట్టణంలో టీడీపీ అధినేత చంద్రబాబు రిమాండ్‌ను నిరసిస్తూ దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం సారవకోట మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, న్యాయవాదుల నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష కు మాజీ ఎమ్మెల్యే బగ్గ రమణ మూర్తి సంఘీభావం తెలిపారు.మాజీ జడ్పిటిసి రోణంకి కృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణిని కలిసిన ఎంజిఆర్

పాతపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కక్ష పూరితంగా అరెస్టు చేసిన నేపథ్యంలో రాజమహేంద్రవరంలోని తన నివాసంలో శనివారం నారా బ్రాహ్మణిని కలసి సంఘీభావాన్ని పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , ప్రముఖ సామజిక వేత్త మామిడి గోవిందరావు కలిశారు. ఈ సందర్భండగా బ్రాహ్మణి మాట్లాడుతూ త్వరలో అధినేత బయటకు వస్తున్నారని, ఎవరు కూడా అధైర్య పడొద్దు అని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నందిగాం : మండలంలోని లఖిదాసుపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బోళ్ల హిమంత్, బందాపు జశ్వంత్‌లు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక కాబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల టెక్కలిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని నెట్‌బాల్, స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు యాగాటి త్రినాధరావులను పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బాలక రామారావు, ఉపాధ్యాయులు రంకిణి రామారావు, తులసి ప్రసాద్, బెందాళం రత్నం, ప్రియదర్శినీ, గోవిందరాజు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

నవోదయకు సాయికిరణ్ ఎంపిక

ఆమదాలవలస : మండలంలోని కొర్లకోటకు చెందిన ముంగంటి ఓం సాయికిరణ్ జవహర్ నవోదయ పాఠశాలకు ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యాడు. ఓం సాయి కిరణ్ మండల ప్రాథమిక పాఠశాల కొర్లకోట గ్రామంలో 5వ తరగతి చదువుతున్నాడు. నవోదయకు ఓం సాయికిరణ్ ఎంపిక కావడం పట్ల సర్పంచ్ సనపల అన్నపూర్ణమ్మ ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సువ్వారి ఝాన్సీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరి అప్పారావు సహోపాధ్యాయులు బలగ శ్రీనివాసరావు, కంచరాపు రాజేశ్వరరావు, బొడ్డేపల్లి రమేష్, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు. గత విద్యా సంవత్సరంలో కూడా ఇదే పాఠశాల నుండి హనుమంతు నికేష్ కుమార్ ఎంపిక కావడంతో ముందు ముందు ఇదే ఒరవడిని కొనసాగించాలని గ్రామస్తులు ఉపాధ్యాయులను కోరారు. రాబోయే విద్యా సంవత్సరం నందు పాఠశాలలో విద్యార్థులను స్వచ్ఛందంగా చేర్పించేందుకు ఇటువంటి సంఘటనలు ఎంతో దోహద పడతాయన్నారు.

కళాశాల అంతర్గత అభివృద్ధికి చర్యలు

శ్రీకాకుళం అర్బన్ : ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల అంతర్గత అభివద్ధికి పెద్దపీట వేసేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్టు ప్రిన్సిపాల్ పి.సురేఖ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో అభివృద్ధి కమిటీ సమావేశం కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఖేలో ఇండియా ప్రతిపాదనతోపాటు సిసి కెమెరాల ఏర్పాటు, ఎన్ఆర్ ఐఎఫ్ ర్యాంకుల్లో మెరుగుకు తీసుకోనున్న చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో మాజీ రిజిస్ట్రార్ జి.తులసి రావు, రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, మున్సిపల్ ఇంజనీర్ సుగుణాకర రావు పారిశ్రామిక వేత్త అంధవరపు ప్రసాద్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు నాగేశ్వరరావు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి. సత్యనారాయణ, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. హరిత, తెలుగు విభాగాధిపతి పి. రమణ పాల్గొన్నారు.

స్వచ్ఛత సేవపై అవగాహన ఉండాలి

పలాస : స్వచ్ఛత సేవ పై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ మంత్రి కార్యాలయంలో వద్ద శనివారం స్వచ్ఛత సేవా 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి పిహెచ్‌సి పరిశీలన

కోటబొమ్మాళి : మండలంలో కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమా మల్లేశ్వరావు అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వసతులు, డైలీ ఆస్పత్రికి వచ్చిన రోగుల వివరాలు, మందులు పరిస్థితి డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సంబంధించి సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని ఆయన వైద్యులను సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ బొమ్మాళి రాము, ఎంపిటిసి పంకు లక్ష్మిరాము, వైద్య సిబ్బంది ఉన్నారు.

అన్నం వడ్డిస్తున్న సూర శ్రీనివాసరావు

తోటపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

అన్నదానం మహాదానంతో సమానమని ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం తోటపాలెం ఎస్ఎస్ఆర్ పురం, నగరంలోని ఫాజుల్ బాగ్‌పేట ప్రాంతాల్లో శనివారం వినాయక నవరాత్రులను పురస్కరించుకొని సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సందర్శకులకు అన్నం వడ్డించారు. అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారన్నారు. మూడు చోట్ల సుమారు ఆరు వేల మందికి అన్నప్రసాదాన్ని అందించారు.